భద్రకాళీ ఆలయానికి విద్యుత్ ప్యానెల్ అందజేత

వరంగల్, ఆగస్టు 20 : నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయానికి పవర్ సప్లయ్ ప్యానల్ బోర్డును ఓ భక్తుడు అందజేశాడు. ఆలయంలో పవర్ సప్లయ్ బోర్డు పాతబడడంతో రూ.1.20 లక్షల విలువైన కొత్త ప్యానల్ బోర్డును ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు శేషుకు ఆర్ఆర్ ఎలక్ట్రికల్స్ అధినేత రాధాకృష్ణ మంగళవారం అందజేశారు. అనంతరం పూజలు చేసి, ఆలయంలో బోర్డును అమర్చారు.

ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

ఆత్మకూరు, ఆగస్టు 20 : ఆత్మకూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్, ప్రాస్పెక్టస్‌ను హెచ్ఎం పుల్ల నిర్మలా కుమారితో కలిసి ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు సెప్టెంబర్ 10 వరకు గడువు ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేమారెడ్డి, సమత, శ్రీదేవి, రాజు, గ్రేస్మా, వసంత, రజిత, జూనియర్ అసిస్టెంట్ భాగ్యమ్మ పాల్గొన్నారు.

ఆర్టీసీకి కాసుల వర్షం

- 'రాఖీ' ఆదాయం రూ.3.20 కోట్లు
- రికార్డుస్థాయిలో రాబడి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 20: రాఖీ పౌర్ణమి ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. రికార్డుస్థాయిలో ప్రయాణాలు సాగించగా ఆదాయం కూడా అంతేస్థాయిలో వచ్చింది. రాఖీ పండుగరోజు వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల నుంచి రూ.3.20 కోట్లు ఆదాయం ఆర్జించింది. ఇది ఆర్టీసీ చరిత్రలోనే ఓ రికార్డు. సాధారణంగా రోజువారీ ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) కంటే రాఖీ పండుగ రోజు 119 శాతం నమోదైంది. రోజూ ఆర్టీసీకి రూ.2కోట్లకుపైగా వచ్చే ఆదాయం పండుగరోజు రూ.3.20 కోట్లు వచ్చింది. గత ఏడాది 4.19 లక్షల కిలోమీటర్లు బస్సులను నడపగా రూ.2.57 కోట్లు వచ్చింది. ఓఆర్ గత ఏడాది 98 నమోదు కాగా ఈ సారి 119 శాతం నమోదైంది. రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో మొత్తం 5,58,244 మంది ప్రయాణించగా ఇందులో మహిళల సంఖ్య 3,84,633(69 శాతం), ఫేర్ పెయిడ్ ప్రయాణికులు 1,73,611(31 శాతం) మంది ఉన్నారు. 9 డిపోల పరిధిలో ఆగస్టు 19న సుమారు 930కిపైగా బస్సులు 4.23 లక్షల కిలోమీటర్లకుపైగా ప్రయాణించాయి. దీంతో రూ.3.20 కోట్ల ఆదాయం వచ్చింది. ఆర్టీసీ అధికారులు తీసుకున్న నిర్ణయాలతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు అదనపు బస్సులు నడిపించడంతో ఆదాయం పెరిగింది. హైదరాబాద్ నుంచి హనుమకొండ రూట్లలో అత్యధికంగా ఆదాయాన్ని అర్జించింది.

వరంగల్-1 డిపో పరిధిలో..

ఆర్టీసీ వరంగల్-1 డిపో సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాఖీ పండుగ సందర్భంగా 71107 కిలోమీటర్లు ఆపరేట్ చేసి రూ.50.96 లక్షల ఆదాయం సాధించినట్లు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందిని రీజినల్ మేనేజర్ డీ విజయభాను, డిప్యూటీ ఆర్ఎంవో కేశరాజు భానుకిరణ్ అభినందించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చిమ్మని సంతోష్‌కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్ (మెకానికల్) శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగరోజు డిపోల వారీగా ఆదాయం

హనుమకొండ	38.55 లక్షలు
జనగామ	38.40
వరంగల్-1	50.96
వరంగల్-2	42.23
మహబూబాబాద్	20లక్షలు
నర్సంపేట	31.49
పరకాల	26.53
తొర్రూరు	38.86
భూపాలపల్లి	33.12

ఉద్యోగులు, సిబ్బంది సమష్టి కృషితోనే..

ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సమష్టి కృషితోనే రాఖీ పండుగ రోజు రీజియన్‌కు అధిక ఆదాయం లభించింది. ఆర్టీసీ బస్సు ప్రయాణంతో భద్రత ఉంటుంది. భవిష్యత్‌లో కూడా ఇలాగే ప్రతి ఉద్యోగి, సిబ్బంది, అధికారి కృషి చేసి ఆర్టీసీని ఆదాయంలో ముందుకు నడిపిస్తాం. – డీ విజయభాను, ఆర్ఎం

హోరాహోరీగా విద్యుత్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఎన్నికలు

విజేతలు వీరే..

హనుమకొండ, ఆగస్టు 20 : టీజీ ఎన్పీడీసీఎల్ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యుల ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. మంగళవారం నక్కలగుట్టలోని ఎస్సీ కార్యాలయ ఆవరణలోని స్పోర్ట్స్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన ఎన్నికల్లో నువ్వా నేనా అనేలా పోటీపడ్డారు. ఉమ్మడి జిల్లా ఎన్పీడీసీఎల్ పరిధిలో వివిధ కేటగిరీల్లో పనిచేసే 168 మంది క్రీడాకారులు ఉన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా క్రీడలు జరిగినపుడు ఈ క్లబ్ నుంచి పాల్గొంటారు. దీనికి హనుమకొండ ఎస్ఈ చైర్మన్‌గా, మిగిలిన జిల్లాల ఎస్ఈలు సభ్యులుగా, హనుమకొండ టెక్నికల్ డీఈ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. వీరితో పాటు క్రీడాకారుల నుంచి ముగ్గురిని సభ్యులుగా నియమిస్తారు. ఈ ఎన్నిక ఏకగ్రీవం కాకపోవడంతో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించారు. 8 మంది నామినేషన్ వేయగా ఆరుగురు పోటీలో ఉన్నారు. మంగళవారం పోలింగ్ జరుగగా మధ్యాహ్నం కౌంటింగ్ చేపట్టి విజేతలను ప్రకటించారు. అత్యధిక ఓట్లు వచ్చిన వీ సునీల్ కుమార్, ఈ ప్రేమ కుమార్, ఎండీ యాకూబ్ పాషా గెలిచినట్లు ఎన్నికల అధికారి ఆనందం ప్రకటించారు. తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్- 327 మద్దతుతో పోటీ చేసిన ముగ్గురు అభ్యర్థులు విజయం సాధించడంతో ఆ యూనియన్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దొనికల సదయ్య, కార్యదర్శి చిట్ల ఓదెలు పాల్గొన్నారు.

నవ్వుల పండుగ కుటుంబసమేతంగా ఈ చిత్రం చూసి ఎంజాయ్ చెయ్యండి!
WEEKEND BLOCKBUSTER నేడే చూడండి

దిల్ 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.30,9.30
సెన్సేషన్ - భైరతాబాద్ 6.30PM
స్పుష్న - కాటేదాన్ 9.00PM
PVR ఏఏ - అమీర్‌పేట్ 10.40,12.25,5.00,7.55,10.45
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 4.50,7.45,10.50
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 10.45,2.05,5.20,7.30
Cinepolis CCPL- మల్కాజ్‌గిరి 4.05PM
AMB ఎంబి - గచ్చిబౌలి 10.05,4.40,7.50,10.35
PVR గలేరియా - పంజాగుట్ట 9.40,4.35,10.40
MOVIETIME మైత్రీమాల్-సనత్‌నగర్ 1.30,7.30PM
Cinepolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 1.15,4.45,7.50
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,2.35,8.10
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 4.10,7.15PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.40,3.30,8.15
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.45,8.05PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.50PM
PVR పివిఆర్- మూసారంబాగ్ 4.35,7.40PM
Cinepolis లులు మాల్- కూకట్‌పల్లి 10.10,1.35,4.30,8.10
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 7.00PM
INOX GSM - మదీనాగూడ 7.50,10.50PM
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 4.20,11.05PM
MOVIETIME మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 4.30,8.00PM
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 4.35PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 7.55,10.45
MOVIETIME మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.40PM
INOX సత్వనెక్లిప్ - కవాడిగూడ 4.50,7.50
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 11.00PM
MOVIETIME మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.30PM
INOX అశోక - వై.జంక్షన్ 12.50,4.45,10.40
MOVIETIME రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 4.50PM
PVR PRISM - గచ్చిబౌలి 4.20PM
MOVIETIME లక్ష్మినరసింహ- మియాపూర్ 4.35PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.40,11.05PM
ASIAN పీవీఆర్ పేస్ట్ - ఉప్పల్ 1.20PM
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట 10.50PM
TIVOLI తివోలి - సికింద్రాబాద్ 10.45,4.50PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 4.35,7.25
AMB ఎంబి - గచ్చిబౌలి 4.20PM
MULTIPLEX విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
ASIAN పీవీఆర్ పేస్ట్ - ఉప్పల్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN పీవీఆర్ పేస్ట్ - ఉప్పల్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
ASIAN పీవీఆర్ పేస్ట్ - ఉప్పల